వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ కాపీ

బుధవారం 04.11.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి

సీఎంను విమర్శించే హక్కు ప్రజలకు ఉంది

మద్రాస్ హైకోర్టు స్పష్టం



చెన్నై: ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని విమర్శించడం పౌరుల ప్రాథమిక హక్కు అని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. రాజకీయ విమర్శలు చేసినంత మాత్రాన కేసులు నమోదు చేయడం సరికాదని పేర్కొంది. హింసను ప్రేరేపించడం లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే ఆధారాలుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. డీఎంకే కౌన్సిలర్ సుధపై తమిళనాడు సీఎం విజయ్‌ను కించపరిచారనే ఆరోపణలతో నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ, జస్టిస్ ఎస్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం ప్రభుత్వాన్ని ప్రశంసించడంతోపాటు విమర్శించే హక్కు కూడా పౌరులకు ఉందని తెలిపారు. పాలకులు విమర్శలకు అతీతులు కారని స్పష్టం చేశారు. పోలీసులు అధికార పార్టీ ప్రయోజనాల కోసం కాకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.



'ప్రళయ్' క్షిపణి పరీక్ష

విజయవంతం

న్యూఢిల్లీ: అత్యాధునిక 'ప్రళయ్' క్వాసీ బాలిస్టిక్ క్షిపణిని మంగళవారం ఒడిశాలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి 500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు.సాధారణ బాలిస్టిక్ క్షిపణులతో పోలిస్తే తక్కువ ఎత్తులో ప్రయాణిస్తూ, గాలిలో దిశను మార్చుకునే సామర్థ్యం ప్రళయ్ సొంతం. దీంతో శత్రువుల వైమానిక రక్షణ వ్యవస్థలకు దీన్ని అడ్డుకోవడం కష్టమవుతుంది. ఈ క్షిపణిని భారత సైన్యం, వైమానిక దళంలో ప్రవేశపెట్టనున్నారు.

ముంపునకు గురయ్యే భూములకు
తగిన పరిహారం



- తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై సీఎం రేవంత్ సమీక్ష
- ముంపు భూములకు పరిహారంపై స్పష్టత

హైదరాబాద్: తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైన సీఎం.. ప్రాజెక్టు పురోగతి, మహారాష్ట్రతో సమన్వయం, ముంపు సమస్యలు, పరిహారం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గతంలో రెండు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందాలు, ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని కీలక పత్రాలను ఆ రాష్ట్ర అధికారులకు అందజేయాలని రేవంత్ స్పష్టం చేశారు. అలాగే, ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. పరిహారం చెల్లింపుల కోసం అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో అందుబాటులో ఉంచుతామని రేవంత్ స్పష్టం చేశారు. ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సర్వే నిర్వహించినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియకు అవసరమైన సహకారం అందించాలని, మహారాష్ట్ర అధికారులకు ఎప్పటికప్పుడు పూర్తి సమాచారాన్ని అందించాలని అధికారులను ఆజ్ఞాపించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజ్ విషయంలో అంతర్రాష్ట్ర సమన్వయానికి ప్రాధాన్యత ఇస్తూ, మహారాష్ట్రతో చర్చలను నిరంతరం కొనసాగించాలని సీఎం సూచించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై స్పష్టతతో ముందుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తుమ్మిడిహెట్టి బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచించారు. ప్రాజెక్టు కారణం గా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు.

కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి

కేంద్ర ప్రాయోజిత పథకాల లక్ష్యాలు నెరవేరాలి

కేంద్ర శాఖలతో నిరంతర సమన్వయం చేసుకోవాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



సింగరేణి తొలగింపు కార్మికులకు
గుడ్ న్యూస్

గైర్హాజరు కారణంగా తొలగింపునకు గురైన వారికి మళ్లీ అవకాశం

యాజమాన్యం నిర్ణయం

హైపవర్ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, నవంబర్ 3:

సింగరేణి సంస్థలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో విధులకు గైర్హాజరు కారణంగా తొలగించబడిన మాజీ ఉద్యోగుల కేసులను పునఃపరిశీలించాలని యాజమాన్యం నిర్ణయించింది. మళ్లీ ఉద్యోగంలోకి తీసుకునేందుకు హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. 01.01.2023 నుంచి 31.12.2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా తొలగించబడిన వారు దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. 01.04.2026 నాటికి 46 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలని పేర్కొంది. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంత ప్రజా ప్రతినిధులతో సమావేశం సందర్భంగా డిస్మిస్డ్ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరిన నేపథ్యంలో ఈ అంశాన్ని పరిశీలించాలని ఆయన సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో 2023 నుంచి 2025 మధ్య కాలంలో గైర్హాజరు కారణంగా డిస్మిస్ అయిన ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం మంగళవారం ఉత్తర్వులు విడుదల చేసింది.



ఇవీ అర్హతలు

తొలగించబడిన కాలానికి ముందున్న గత 05 క్యాలెండర్ సంవత్సరాలలో ఏదైనా 2 సంవత్సరాలలో కనీసం 100 మస్టర్లు పూర్తి చేసి ఉండాలి. జనరల్ అసిస్టెంట్ ట్రైనీ , కేటగిరీ-1 పోస్టులో పునఃనియామకం కోసం వైద్యపరంగా ఫిట్‌గా ఉండాలి.అర్హత కలిగి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే డిస్మిస్డ్ ఉద్యోగులు తగిన ప్రొఫార్మాలో దరఖాస్తును పూర్తి చేసి, తాము చివరగా పనిచేసిన గని / డిపార్ట్‌మెంట్ అధిపతికి సమర్పించాలి. దరఖాస్తు సమర్పించడానికి చివరి తేదీ 14.11.2026గా సింగరేణి యాజమాన్యం నిర్ణయించింది. ఏరియా జనరల్ మేనేజర్లు అర్హత కలిగిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, తదుపరి చర్యల నిమిత్తం నిర్దేశిత తేదీలోగా సంబంధిత అధికారులకు పంపించాలని కోరింది. పూర్తి వివరాల కోసం సంబంధిత గనులు లేదా శాఖల అధికారులను సంప్రదించాల్సి ఉంటుంది.

జీహెచ్ఎంసీలో 'అవినీతి' సార్

అక్రమాస్తుల కేసులో పేదరిక నిర్మూలన సంస్థ ఏడీ యాదగిరిరావు అరెస్టు

హైదరాబాద్ సహా 10 చోట్ల ఏసీబీ సోదాలు

4.75 కోట్ల ఆస్తుల గుర్తింపు

మార్కెట్‌లో వాటి విలువ భారీగా.. 1.7 కిలోల పసిడి, 3 కిలోల వెండి

ఉప్పల్, సూర్యాపేటల్లో ఇళ్లు, వాణిజ్య భవనాలు

73 లక్షల విలువైన కార్లు

రూ. 36 లక్షల విలువైన ఎలక్ట్రానిక్, గృహోపకరణాలు

హైదరాబాద్ : ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో మెప్మా అదనపు డైరెక్టర్ నల్లగుంట్ల యాదగిరిరావును ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పది ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచి యాదగిరిరావు, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీల ఇళ్లలో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. తమ సోదాల్లో లభించిన పత్రాల ఆధారంగా యాదగిరిరావుకు ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ. 4.75 కోట్ల విలువైన చిర, స్థిరాస్తులు ఉన్నట్లు గుర్తించామని ఏసీబీ అధికారులు చెప్పారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. హైదరాబాద్, నల్లగొండ, సూర్యాపేటల్లో రూ.58.63 లక్షల విలువైన 12 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. హైదరాబాద్, ఉప్పల్‌లలో రూ.31.36 లక్షల విలువైన ఇళ్ల స్థలాలు, ఉప్పల్‌లోని హైకోర్టు కాలనీలో రూ.2.75 కోట్ల విలువైన జీ-ప్లస్ 3తోపాటు పెంట్ హౌస్, రూ.1.06 లక్షల విలువైన వాణిజ్య దుకాణం, హబ్సీగూడ, పెద్ద అంబర్‌పేటల్లో 400 గజాల విస్తీర్ణంలో రెండు ఓపెన్ ప్లాట్లు, పార్కింగ్ స్థలం, మేడిపల్లిలో 3,006 చదరపు గజాల ఓపెన్ ప్లాట్, గాంధీ నగర్‌లో 633 గజాల స్థలం, సూర్యాపేటలోని మామిళ్లగడ్డలో రూ.4.75 లక్షల విలువ గల ఇల్లుతోపాటు 580 గజాల స్థలం గుర్తించారు. ఉప్పల్- హైకోర్టు కాలనీలోని ఇంట్లో 1,792 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు, రూ.73 లక్షల విలువైన 2 (రూ.50 లక్షల విలువ గల టయోటా ఫార్చ్యూనర్, రూ.21లక్షల మహీంద్రా థార్) కార్లు, రూ.2.80 లక్షల విలువ గల 3 ద్విచక్ర వాహనాలు, రూ.29.08 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ.7,01,171 విలువ గల ఎలక్ట్రానిక్ పరికరాలను గుర్తించారు. వీటితోపాటు బ్యాంకు ఖాతాల్లో రూ.32.30 లక్షల నగదు నిల్వలు ఉన్నాయని ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. వీటి విలువ రూ.4.75 కోట్లు ఉంటుందని ఆయన అన్నారు. ఓ రబ్బరు, మరో ట్రాన్స్‌మిషన్ కంపెనీల్లో యాదగిరిరావు కుమారుడి పెట్టుబడులపై లోతుగా దర్యాప్తు జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు పెంపు

నామినేషన్ల వరకు ఓటు నమోదుకు అవకాశం : సీఈఓ

హైదరాబాద్, నవంబరు 3 :

షెడ్యూల్ ప్రకారం పట్టభద్రుల ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 25న వెలువరిస్తామని, ఆరోజు నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అయితే ఓటు హక్కు నమోదు దరఖాస్తు సమర్పణకు మాత్రం ఈనెల 6 వరకు కాకుండా ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు అవకాశం కల్పిస్తున్నట్లు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రెండు రోజులుగా ఓటరు నమోదుకు సంబంధించి.. సీఈఓ అధికారిక పోర్టల్ మొరాయించడంతో పట్టభద్రులు ఇబ్బంది పడాల్సివస్తోందని, ఆన్‌లైన్ ప్రక్రియ నిలిచిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించి సేవలన్నీ పునరుద్ధరిస్తామన్నారు.



సర్‌లో పేరు గల్లంతైతే..
ఫారం-6 సమర్పించొచ్చు

ఎన్నికల సంఘం



గుంత తవ్వారు... పూడ్చడం మరిచారు

కేబుల్ లైన్ అధికారుల నిర్లక్ష్యానికి ఆర్ఎంపీ డాక్టర్‌కు తీవ్ర గాయాలు

వాస్తవం : ఎల్కతుర్తి

అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ ల బాధ్యతారాహిత్యం అమాయక ప్రజల ప్రాణాల మీదకు తెస్తోంది. కేబుల్ లైన్ల కోసం రోడ్డు పక్కన గుంతలు తవ్వి, వాటిని పూడ్చ కుండా అలాగే వదిలేయడంతో ఓ గ్రామీణ వైద్యుడు తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు.ఎల్కతుర్తి మండల పరిధి లోని కోతులనడుమ గ్రామంలో గల రైతు వేదిక సమీపం లోని జీలుగుల క్రాస్ రోడ్డు వద్ద ఈ దారుణం చోటు చేసుకుంది. ఆడెపు శ్రీవర్ధన్ అనే ఆర్ఎంపీ డాక్టర్ మం గళవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన విధి నిర్వహణలో భాగంగా బైక్‌పై వెళ్తుండగా, ఎదురుగా వడ్ల లోడ్‌తో వస్తున్న ఒక గుర్తుతెలియని ట్రాక్టర్ ఒక్కసారిగా ముందుకు వచ్చింది. ఆ ట్రాక్టర్‌కు సైడ్ ఇవ్వబోయిన శ్రీవర్ధన్, రోడ్డు పక్కనే ప్రమాదకరంగా తెరిచి ఉన్న గుం తలోకి బైక్‌తో సహా దూసుకెళ్లాడు.సదరు గుంతను ఒక సంస్థ వారు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (ఓఫీజ) లైన్ల ఏర్పా టు కోసం తవ్వినట్లు స్థానికులు చెబుతున్నారు. గుంతలో పడటంతో శ్రీవర్ధన్‌కు వెన్నుపూసకు శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన తోటి వాహనదారులు, స్థానికులు వెంటనే స్పందించి క్షతగా త్రుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలిం



చారు.పనులు ముగిసిన తర్వాత గుంతలను పూడ్చి రోడ్డు ను యథాస్థితికి తీసుకురావాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని బాధితుడు శ్రీవర్ధన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వాపోయాడు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన ఆ కంపెనీ అధికారులు, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, తనకు న్యాయం చేయాలని బాధితుడు డిమాండ్ చేశారు. రోడ్లపై ఇలాంటి మృత్యుకూపాలను వదిలేస్తూ ప్రజల ప్రా ణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై ఉన్నతాధి కారులు నిఘా పెట్టాలని, తక్షణమే ఆ గుంతలను పూడ్చే లా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి హైవేపై మంగళవారం తృటిలో పెను ప్రమాదం తప్పింది. ట్రాలీ లారీలో తరలిస్తున్న చైన్ జేసీబీ అకస్మాత్తుగా లారీపై నుంచి కిందపడింది. అయితే ఆ సమయంలో ఎలాంటి వాహనాలు, వ్యక్తులు సమీపంలో లేక పోవడంతో ప్రమాదం తప్పింది.జేసీబీ కిందపడటంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీ ల్చుకున్నారు. సమాచారం అందుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంటనే సంఘటనా స్థ లానికి చేరుకుని పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

సయ్యద్ జుబేర్‌పై రౌడీషీట్ ఓపెన్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట:



ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన సయ్యద్ జుబేర్‌పై పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేశారు. మహిళల పట్ల అస భ్యంగా ప్రవర్తించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అతని నేర ప్రవృత్తిని పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు చేపట్టినట్లు సిరిసిల్ల డీఎస్పీ కె. నాగేంద్రచారి తెలిపారు.ఈ సందర్భంగా డీ ఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా, ముఖ్యంగా మ హిళల పట్ల అస భ్యం గా ప్రవర్తించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్య క్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

బియ్యమో రామచంద్రా!

- నిబంధనలు బేఖాతర్..
- ఇష్టారాజ్యంగా బియ్యం ధరలు!
- ప్రభుత్వం ప్రకటించిన ధరల అమలు ఎక్కడ?
- 26 కేజీల ముద్రణతో సర్కారుకు, బరువు తక్కువతో ప్రజలకు కుచ్చుటోపి
- మిల్లుల నుంచి హోల్‌సేల్ రిటైల్ వ్యాపారుల వరకు ఇదే తీరు

వాస్తవం : రాజేంద్రనగర్

ఒకప్పుడు ఆకలి బాధలను వర్ణించేందుకు 'అన్నమో రా మచంద్రా!' అనే నానుడి ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం బి య్యం ధరలను తలచుకుంటే 'బియ్యమో రామచం ద్రా!' అనేటట్లుగా పరిస్థితులు దాపురించాయని జనాలు మండి పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్యుడికి బియ్యం కొనుగోలు భారంగా మారుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకవై పు ప్రభుత్వం బియ్యం ధరలపై నిర్దిష్ట రేట్లను ప్రకటిస్తూ నే ఉంది. మరోవైపు మార్కెట్‌లో మాత్రం వాటి అమ లుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

క్వింటాలుకు రూ.7,600 నుంచి రూ.9,000 వరకు

శంషాబాద్, పాలమాకులతో పాటు పలు ప్రాంతాల్లోని రైస్ మిల్లుల్లో వ్యాపారులు బియ్యం రకాన్ని, నాణ్యతను బట్టి క్వింటాలుకు రూ.7,600 నుంచి రూ.9,000 వర కు ధరలు చెబుతున్నారు. ముఖ్యంగా పాత బియ్యానికి అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. దీంతో బియ్యం కొనుగోలు చేయాలంటేనే సా మాన్య వినియోగదారులు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్ప డుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడా ది, రెండేళ్ల క్రితం బియ్యాన్ని ఇప్పటి మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా రేట్లను పెంచి అమ్మడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వం ప్రకటించిన ధరల మాటేమిటి?

ప్రభుత్వం ప్రకటించినట్లు పేర్కొంటున్న ధరల ప్రకారం బీపీటీ బియ్యం కిలో రూ.66, ఆర్ఎన్ఆర్ కిలో రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాల బియ్యం కిలో రూ.79గా ఉన్నాయి. అయితే ఈ ధరలు ఏ మేరకు అమలవుతున్నా యి? వీటికి సంబంధించిన నిబంధనలు వ్యాపారులకు వర్తిస్తున్నాయా? అనే ప్రశ్నలు వినియోగదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ధరలు, మార్కెట్‌లో వ్యాపారులు విక్రయిస్తున్న ధరల మధ్య వ్య త్యాసానికి అదుపు లేకుండా పోయింది. దానికి గల కారణాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

ధరల పట్టికలు ఎక్కడ?

రైస్ మిల్లులతో పాటు హోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల వద్ద బియ్యం ధరలకు సంబంధించిన పట్టికలు, బ్యానర్లు కని పించడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ధరల వివరాలు అందుబాటులో లేకపోవ డంతో ఏ రకం బియ్యం ఎంత ధరకు విక్రయిస్తున్నారో తెలి యదు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని




ఒకప్పుడు ఆకలి బాధలను వర్ణించేందుకు 'అన్నమో రా మచంద్రా!' అనే నానుడి ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం బి య్యం ధరలను తలచుకుంటే 'బియ్యమో రామచం ద్రా!' అనేటట్లుగా పరిస్థితులు దాపురించాయని జనాలు మండి పడుతున్నారు.

సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బియ్యం ధరల విషయంలో పారదర్శకత ఉండాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారులకు స్పష్టమైన ధరల వివరాలు అందుబాటులో ఉంచాలని కోరుతు న్నారు. వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు నిర్ణయి స్తున్నారనే ఆరోపణలపై అధికారులు స్పందించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. వాస్తవాలను పరిశీలించాలని ప్రభుత్వానికి సామాన్య ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యాపారులు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రజలను మోసం చేయడంలో తెలివి మీరిపోతున్నారని ఆరోపణలు విని పిస్తున్నాయి. ఐదు శాతం జీఎస్టీ నుండి తప్పించు కునేందుకు బియ్యం బస్తాలపై 26 కిలోల ప్రింట్ వేస్తున్నారని ప్రధాన ఆరోపణ. 26 కేజీల ప్రింట్ ఉన్న బస్తాలలో 22 నుండి 25 కిలోల వరకే వ్యాపారులు బియ్యం నింపి నిండా మోసం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించేనా?

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, వినియోగ దారుల హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం చర్య లు తీసుకోవాలి. సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. రైస్ మిల్లులు, హోల్‌సేల్, రిటైల్ దుకా ణాల్లో విక్రయ ధరలు, బిల్లులకు వర్తించే నిబంధ నలను అధికారులు పరిశీలించాలనే వాదనలు వినిపిస్తు న్నాయి. ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.సామాన్యుడి నిత్యావసరమైన బియ్యం ధర విషయంలో పారదర్శకత ఎప్పుడు వ స్తుంది? ధరలపై నెలకొన్న సందిగ్ధతకు అధికారులు ఎప్పుడు తెరదించుతారు? అన్న ప్రశ్నలకు సంబంధిత శాఖల నుంచి సమాధానం రావాల్సి ఉంది.



బస్తాపై ప్రింట్ 26 కిలోలు.. వ్యాపారులను బట్టి 22 నుండి 25 కిలోల తూకం వస్తున్న బియ్యం.

ధరల నియంత్రణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ

ధరల నియంత్రణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. రైస్ మిల్లులలో, హోల్సేల్ రిటైల్ షాప్ లలో బియ్యం ధరల పట్టిక కచ్చితంగా పెట్టాల్సిందే. మోసాలకు పాల్పడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. బియ్యం నాణ్యతను బట్టి ప్రభుత్వం ప్రకటించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయాలు కొనసాగేలా చూస్తాం. అక్రమ వ్యాపా రాలపై ప్రత్యేక బృందాల ద్వారా నిఘా పెంచుతాం. ప్రభుత్వ నిబంధనలను పాటించని వ్యాపారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

వనజాత రెడ్డి
రంగారెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి(డిసిఎస్ఓ)

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో

మౌలిక వసతుల కల్పించేందుకు కృషి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



వాస్తవం : ముధోల్

ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో (సీహెచ్సీ) వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసు కుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.మంగళవారం ఆయన ముధోల్ ప్రభు త్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సంఖ్య, ప్రతిరోజూ చికిత్స కోసం వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రక్త పరీ క్షల గది, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు, మందులు అందు బాటులో ఉంచాలని సూచించారు.ఆసుపత్రి భవనం పాతదైనందున అవసరమైన మర మ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసు పత్రిలో మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నూతన ఆసుపత్రి భవన ని ర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు చేపడ తామని తెలిపారు. ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శ్రీలత, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

వాస్తవం : ముధోల్

ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవంతిని తొలగిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని స్థానంలో నూతన అదనపు తరగ తుల ని ర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఉపా ధ్యాయుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యా ర్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావా లన్నారు. వారి స్నేహితులెవరైనా బడికి రానట్లయితే, వారిని కూడా తీసుకొని రా వాల న్నారు. వారితో లెక్కలు సులభంగా అర్థమయ్యేలా మెలకువలను నేర్పి, కొన్ని లెక్క లు చేయించారు. ఇంగ్లీష్ పదాలను వ్యతిరేక క్రమంలో చదివిపించారు. విద్యార్థుల ప్రతి భను కలెక్టర్ మెచ్చుకున్నారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇ చ్చారు. వారిని అభినందించారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ శ్రీలత, ఎంపిడివో లవ కుమార్, డిఎల్పిఓ లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం పాల్గొన్నారు.

జూదంపై ఉక్కుపాదం

●పేకాట నిర్మూలనకు నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలు

●24 గంటల నిఘా.. జూదం స్థావరాలపై ఆకస్మిక దాడులు

●కేసుల్లో పట్టుబడితే ప్రభుత్వ ఉద్యోగాలకూ ఇబ్బందులు తప్పవు

●సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యం.. కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయండి

● ఎస్పీ ఏం. రాజేష్ చంద్ర

వాస్తవం : కామారెడ్డి :

జిల్లాలో జూదం, పేకాట కార్యకలాపాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలకు సిద్ధమైంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు 24 గంటల పాటు జిల్లావ్యాప్తంగా నిఘా కొనసాగిస్తూ జూదం స్థావరాలపై ఆకస్మిక దాడులు నిర్వహించనున్నాయి. జూదం నిర్వహించే నిర్వాహకులతో పాటు పాల్గొనే వారిపైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్పీ స్పష్టం చేశారు.

కుటుంబాలను రోడ్డున పడేయొద్దు

తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే అత్యాశతో కొందరు జూదం, పేకాటకు బానిసలవుతున్నారని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించిన డబ్బును పేకాటలో పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని, ఈ వ్యసనం కారణంగా కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తి కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని పేర్కొన్నారు. జూదం సంపాదనకు మార్గం కాదని, జీవితాలను నాశనం చేసే వ్యసనమని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు.

యువత భవిష్యత్తుతో చెలగాటం వద్దు

ముఖ్యంగా యువత క్షణికావేశాలకు, అత్యాశకు లోనై జూదానికి అలవాటుపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు. పేకాట కేసుల్లో పట్టుబడి కేసులు నమోదైతే పోలీసు రికార్డుల్లో వివరాలు నమోదవుతాయని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నప్పుడు పోలీసు వెరిఫికేషన్ సమయంలో గత కేసుల వివరాలు పరిశీలనకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది ఉద్యోగ అవకాశాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దర్యాప్తులో భాగంగా చట్టప్రకారం వేలిముద్రలు సేకరించి పోలీసు రికార్డుల్లో భద్రపరిచే అవకాశం ఉంటుందని తెలిపారు.

జూద స్థావరాలపై నిరంతర నిఘా....

జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఆకస్మిక దాడులు నిర్వహిస్తాయని ఎస్పీ తెలిపారు. జూద కార్యకలాపాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా జూదం, పేకాట నిర్వహిస్తున్నట్లు గుర్తించినా, సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం



అందించాలని ఎస్పీ కోరారు.జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 8712686133 సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. జూదం, పేకాట నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కుటుంబాలకు, సమాజానికి మంచి భవిష్యత్తును అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో

నిర్లక్ష్యం వహించరాదు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్



వాస్తవం : చందుర్తి

చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రుద్రంగి సబ్ సెంటర్, మానాల బడి తండాలో మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి ఏంజెలా ఆల్ఫ్రెడ్ ఆకస్మికంగా పర్యటించి వైద్య సేవలను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జాతీయ ఆరోగ్య సేవలపై నిర్లక్ష్యం వహించవద్దని, నిర్లక్ష్యం వహిస్తే వైద్యాధికారులను, సిబ్బంది పై చర్యలు తప్పదని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు, గర్భిణీ స్త్రీల ముందస్తు నమోదు, గర్భిణులకు అవసరమైన పరీక్షలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ నిర్దేశిత లక్ష్యాల మేరకు స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధులు గుర్తించిన వారికి సకాలంలో చికిత్స అందిస్తూ నిరంతరం ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం కింద క్షయ వ్యాధి లక్షణాలున్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించి చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చందుర్తి వైద్యాధికారి డాక్టర్ జీవన జ్యోతి, సంబంధిత వైద్య సిబ్బంది, ఇతర ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు ప్రిన్సిపాల్ ఎం. విజయలక్ష్మి

వాస్తవం : చందుర్తి

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 40 మంది బృందంలో ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తరపున ఎంపికైన ఏకైక ప్రిన్సిపాల్‌గా ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ పర్యటనలో ఫిన్లాండ్‌లోని తుర్కు విశ్వవిద్యాలయంలో రెండు రోజులు, హెల్సింకి విశ్వవిద్యాలయంలో మూడు రోజులు పాటు అక్కడి విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు, పాఠశాలల నిర్వహణ విధానాలను అధ్యయనం చేసి, పలు పాఠశాలలను సందర్శించారు. అక్కడ విద్యావ్యవస్థలోని బోధన అధ్యయన పద్ధతులు, అధ్యాపక బృంద పర్యవేక్షణ విద్యార్థుల నైపుణ్యాలపై కులంకషంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఫిన్లాండ్‌లో పొందిన విజ్ఞానాన్ని, అనుభవాలను అధ్యయన, బోధనా పద్ధతులను తెలంగాణ విద్యావ్యవస్థలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు వినియోగించేందుకు తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఐదు రోజుల ఫిన్లాండ్ పర్యటనని విజయవంతంగా ముగించుకుని మంగళవారం స్వదేశానికి తిరిగి వచ్చిన ప్రిన్సిపాల్ ఎం విజయలక్ష్మికి కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

బొమ్మ రెడ్డి పల్లె శివారులో



వాస్తవం : ధర్మారం :

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొమ్మరేడు పల్లె గ్రామ శివారులో బస్సు షెల్టర్ సమీపాన సోమవారం రాత్రి9:30 బైకును నడుపుకుంటూ లారీవి వెనకాల ఢీకొట్టారు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన తమ్మనవేణి శ్రీనాథ్ 27సం, సంవత్సరాలు అను వ్యక్తి తన బ్యాంకు ఉద్యోగి పని ముగించుకొని తన ఇంటికి వెళ్తుండగా బొమ్మరెడ్డి పల్లె బస్టాండు చివరిలో లారీ యొక్క డ్రైవర్ లారీని అజాగ్రత్తగా రోడ్డుపై ఎలాంటి సూచికలు లేకుండా నిలిపి ఉంచడం వల్ల శ్రీనాథ్ తను వెళ్తున్న బైకుతో అజాగ్రత్తగా రోడ్డుపైన పెట్టిన లారీని వెనుకాల నుండి ఢీకొనగా అతని నుదుటి బాగానే రెండు చేతులకు ఇతర శరీర భాగాలకు రక్త గాయాలయి తలకు గట్టిగా తగలడంతో మృతిచెందినాడు. అని అతని యొక్క తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ అయినా విక్కి కుమార్ బీహార్ రాష్ట్రాముకు చెందినవారు లారీడ్రైవర్ , అజాగ్రత్తగా నిలపగా మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం బాడీ శ్రీకాంత్ తెలిపారు.



మహిళా సాధికారతకు ఎన్‌టీపీసీ ప్రోత్సాహం

మూడు నెలల బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమం ముగింపు

మహిళలకు స్వయం ఉపాధిపై దిశానిర్దేశం

వాస్తవం : గోదావరిఖని

మహిళా సాధికారత నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఎన్‌టీపీసీ రామగుండం చేపట్టిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాల్లో భాగంగా దీప్తి మహిళా సమితి (డి ఎం ఎస్) సహకారంతో నిర్వహించిన మూడు నెలల బ్యూటీషియన్ శిక్షణ కార్యక్రమం ముగింపు వేడుకను ఘనంగా నిర్వహించారు సాయిసేవా సమితి సమీపంలోని వృత్తి శిక్షణ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు తజీన్ జావేద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు .శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని సొంతంగా ఆదాయం సంపాదించడంతో పాటు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళలు స్వయం సమృద్ధి సాధించేలా ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ విభాగం దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో భవిష్యత్తులోనూ ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. అవసరాన్ని బట్టి మరింత ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించి మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు శిక్షణ పొందిన మహిళలు ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ బృందం సభ్యులు పాల్గొన్నారు. శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఆచరణలో పెట్టి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని వారు మహిళలకు సూచించారు.మహిళల ఆర్థిక స్వావలంబన నైపుణ్యాభి వృద్ధి, సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్‌టీపీసీ రామగుండం చేపడుతున్న సామాజిక బాధ్యత కార్యక్రమాలకు ఈ శిక్షణ కార్యక్రమం మరో నిదర్శనంగా నిలిచింది.



బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో

సీసీ రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం



వాస్తవం : మేడిపల్లి : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ డివిజన్ రాజా లింగం కాలనీ ఫేజ్-2లో రూ.90 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను, చెంగిచెర్ల డివిజన్ పరిధిలోని శివ దుర్గ కాలనీలో రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ డివిజన్ అధ్యక్షులు పొగుల నర్సింహా రెడ్డి, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పొగుల దిలీప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుర్రి మహేష్, అసర్ల బీరప్ప ,వైస్ ప్రెసిడెంట్ రసాల కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యులు బ్రహ్మన్న గౌడ్, కాంగ్రెస్ నాయకుల చేసిన కుర్రి శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.





భూభారతి రీ సర్వే వివరాలు రైతులకు తెలియజేయాలి

కలెక్టర్ కె. హైమావతి

వాస్తవం : బెజ్జంకి

భూభారతి రీ సర్వేలో భూముల సర్వే చేశాక భూ యజమానులకు సర్వే వివరాలను తెలియజేయాలని, అనుమానం ఉంటే మళ్లీ సర్వే చేసి భూ యజమానుల సందేహాలను నివృతి చేయాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి సంబంధిత సర్వేయర్ లను ఆదేశించారు. మంగళవారం బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామంలో భూభారతి రిసర్వ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ యజమానులకు శాశ్వత పరిష్కారం అందించడం కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ముందుగా చిన్న గ్రామాలను ఎంచుకొని గ్రామంలో భూ సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దడంలో సులువుగా ఉంటుందని మండలంలోని వీరాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరాపూర్ గ్రామంలో మొత్తం 557 ఎకరాల విస్తీర్ణం ఉందని మొత్తం విస్తీర్ణాన్ని సర్వే చేయడం జరుగుతుందని రైతులకు సూచించారు. ముందుగా గ్రామ సరిహద్దు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, కాళీ బాటలను సర్వే చేశాక పట్టా భూములను సర్వే చేయడం జరుగుతుందన్నారు. పట్టా భూ ము



లను సర్వే చేసేందుకు రెండు రోజుల ముందుగానే ఆ యా భూ యజమానులకు సమాచారం అందించాలని సర్వే అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో లైసెన్సు సర్వేర్, జిపిఓ,రెవెన్యూ అధికారులు రోజువారీగా 35 ఎకరాల నుండి 40 ఎకరాలు సర్వే చేస్తారని, భూ సర్వే చేశాక భూ యజమానికి సర్వే వివరాలను తప్పనిసరిగా తెలపాలని ఏమైనా అనుమానం ఉంటే మళ్లీ ఒకసారి సర్వే చేసి భూ యజమానులకు సందేహం లేకుండా నివృత్తి చేయాలని సర్వేలను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ శ్రీకాంత్,సర్వే అధికారులు, రైతులు ఉన్నారు.

జాతీయ ఆరోగ్య సేవలు పరిశీలన



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహిస్తున్న ఎల్ఈపీడీసీ సర్వేలో భాగంగా రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ లత, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి రామ్ రెడ్డితో కలిసి సిరిసిల్ల పట్టణంలోని పీహెచ్సీ తంగళ్ళపల్లి పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి కుష్ఠు వ్యాధి గుర్తింపు సర్వేను మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, ఇంటింటి సర్వే ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అనుమానిత కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని ఎలా గుర్తిస్తున్నారు అనే అంశాలను పరిశీలించారు. సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఇంటిని సందర్శించి, ప్రతి వ్యక్తిని క్షుణ్ణంగా పరీక్షించాలని సూచించారు. అనుమానిత కుష్ఠు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని వెంటనే గుర్తించి, వైద్య పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి తగిన చికిత్స అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ... సర్వే కంపెయిన్ ఇంకా 3 రోజులు మాత్రమే మిగిలి ఉంది. కావున ఆశాలు ఏఎన్ఎంలు సర్వే ను పూర్తి చేయవలెను, కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి, సర్వేకు పూర్తి వివరాలు అందించాలని కోరారు. సర్వేను నాణ్యతతో, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీఎంఓ ఇ దేవ్ సింగ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన

మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

జె. మహేందర్, బి. గణేష్

విద్యార్థులను అభినందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్య ప్రసాద్

వాస్తవం : మేడిపల్లి : మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో ప్రతిభ చాటి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. రాష్ట్రస్థాయి పీఎం కబడ్డీ పోటీలకు పాఠశాలకు చెందిన జె. మహేందర్, బి. గణేష్ ఎంపికై తమ సత్తా చాటారు. అదేవిధంగా జిల్లా స్థాయి పీఎం క్రీడా పోటీల్లోనూ పాఠశాల వి ద్యార్థులు పతకాలు సాధించి ప్రతిభను నిరూపించుకు న్నారు. హర్షద్ లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకోగా, వెన్నెల 100 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం అందుకుంది.మేఘన 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకాన్ని సొంతం



చేసుకుంది. విద్యార్థుల ఈ విజయాల పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన ప్రోత్సాహం, ఆంగ్ల ఉపాధ్యాయిని విజయలక్ష్మి పర్యవేక్షణతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషి ఈ విజయాలకు దోహదపడిందని తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థులను ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



రామగుండంలో పైలాన్ కూల్చివేత రగడ

కేటీఆర్ ప్రారంభించిన

పైలాన్ తొలగింపుపై బీఆర్ఎస్ భగ్గు

దాదాపు 8 గంటల ధర్నా..

ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ దిష్టిబొమ్మ దహనం

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సహా

నాయకుల అరెస్టు పోలీస్ స్టేషన్‌కు తరలింపు

వాస్తవం : గోదావరిఖని

రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా ఏర్పాటు చేసిన పైలాన్ తొలగింపు రాజకీయ దుమారం రేపింది. గోదావరిఖని గాంధీనగర్‌లో అప్పటి మంత్రి కేటీ ఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన పైలాన్‌ను రోడ్డు విస్తరణ పేరుతో జేసీబీ సహాయంతో తొలగించడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి.

జేసీబీ ముందు బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే

పైలాన్ తొలగింపు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు కౌశిక హరి వ్యాళ్ల హరీశ్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులతో కలిసి జేసీబీకి అడ్డంగా నిలబడి ధర్నాకు దిగారు. పైలాన్ తొలగింపును అడ్డుకునే ప్ర యత్నం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారుల తీరుపై చందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పైలాన్ తొలగింపునకు ఎవరు అనుమతిచ్చారు? ఏ ప్రాతిపదికన ఈ చర్యలు చేపట్టారు? అంటూ అధికారులను ప్రశ్నించారు. ఈ క్రమంలో పోలీసులతోనూ వాగ్వాదం చోటుచేసుకుంది.

ఎనిమిది గంటల పాటు ధర్నా.. దిష్టిబొమ్మ దహనం

పైలాన్ కూల్చివేతను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు దాదాపు ఎనిమిది గంటల పాటు ధర్నా కొనసాగించారు. నిరసనను మరింత ఉధృతం చేస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పైలాన్ తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అభివృద్ధి పనులకు గుర్తుగా ఏర్పాటు చేసిన నిర్మాణాలను



కాపాడాలని డిమాండ్ చేశారు.

కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తొలగింపులు : చందర్ ఆరోపణ


రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ గెలిచిన తర్వాత చిరు వ్యాపారుల దుకాణాలు గుళ్లను కూల్చివేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ పార్కులు ఇండస్ట్రియల్ పార్కులు వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించి ఏర్పాటు చేసిన పైలాన్‌లను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా తొలగిస్తున్నారని మండి పడ్డారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేసే ఆనవాళ్లను చెరిపివేయడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా? అని ప్రశ్నించారు.

ధర్నా ముగింపులో అరెస్టులు.. పోలీస్ స్టేషన్‌కు తరలింపు

దాదాపు ఎనిమిది గంటల పాటు కొనసాగిన ఆందోళన నేపథ్యంలో పోలీసులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి గోదావరిఖని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గాంధీ నగర్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.



ఒకవైపు పైలాన్ తొలగింపు మరోవైపు బీఆర్ఎస్ నాయకుల నిరసన దిష్టిబొమ్మ దహనం అరెస్టులతో రామగుండం రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చేపట్టిన పైలాన్ తొలగింపు వ్యవహారం ఇప్పుడు అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ వివాదానికి కేంద్రబిందువుగా మారింది.



రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా ఏ ర్పాటు చేసిన పైలాన్ తొలగింపు రాజకీయ దుమారం రేపింది. గోదావరిఖని గాంధీనగర్‌లో అప్పటి మంత్రి కేటీ ఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన పైలాన్‌ను రోడ్డు విస్తరణ పేరుతో జేసీబీ సహాయంతో తొలగించడంపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి.

మియాపూర్ 550 ఎకరాల ప్రభుత్వ భూమిని

ప్రజా ప్రయోజనం కోసం కేటాయించాలి

ప్రజల నివాసాలకు పట్టాలు ఇవ్వాలి
ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు తప్పవు
యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి హెచ్చరిక

వాస్తవం : శేర్లింగంపల్లి

మియాపూర్ గ్రామ సర్వే నంబర్ 100,101 లలో కాలనీలలో నివాసాలు పోను మిగిలిన 550 ఎకరాల భూమిని ప్రజా ప్రయోజనాల కోసం కేటాయించాలని,ప్రజల నివాసాలకు పట్టాలు ఇచ్చి చట్ట బద్ధత చేయాలని, ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు తప్పవని యంసిపిఐ (యు)రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఇటీవల శేర్లింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామ సర్వే నంబర్ 100,101 లలోని 550 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ఇటీవల సుప్రీం కోర్టు వచ్చిన తీర్పు వెలుగులో రాష్ట్ర ప్రభుత్వం ఈ భూమి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చి ప్రజా పాలన సాగిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పడం వల్ల ఈ భూమిని అమ్మకూడదని ఇక్కడ నివాసాల వారికి ఇంటి పట్టాలి వాళ్ళని డిమాండ్ చేస్తూ ఈరోజు 100,101 సర్వే నంబర్ లోని ప్రభుత్వ భూమిని స్టాలిన్ నగర్, ముజాఫర్ అహ్మద్ నగర్ నివాసాలను ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు సందర్శించారు. తదనంతరం స్టాలిన్ నగర్ ముజాఫర్ అహ్మద్ నగర్ కాలనీ వాసులతో జరిగిన సమావేశంలో యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ.. మియాపూర్ గ్రామ పరిధిలోని 100 101 సర్వే నంబర్లలో 550 ఎకరాల భూమితో పాటు అనేక సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు ఉన్నాయని నాలుగు దశాబ్దాల క్రితమే యంసిపిఐ (యు) ప్రభుత్వాలకు తెలియజేసిందని గుర్తు చేశారు. 1994లో అమర జీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శాసన సభ్యునిగా ఉన్న సమయంలోనే శాసనసభలలో మియాపూర్‌తో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల కబ్జాలకు గురి అవుతున్న భూములపై చర్చపెట్టి ప్రభుత్వాలను నిలదీశారని గుర్తు చేశారు. ఆ సందర్భంలోనే 1996లో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భూముల నిజానిజాల కోసం త్రీసభ్య కమిషన్ వేసి ప్రజల ముందు నివేదించిందని ఆ నివేదికలో ఇది ముమ్మాటికీ ప్రభుత్వ భూమిని తేలడంతోటి మియాపూర్ ఈ భూములలో వారసుల ముసుగులో దొంగ దారిన అధికారులు స్థానిక గ్రామ పరి పాలకులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని పక్క దారి పట్టించి సొసైటీల పేరుతోటి మధ్యతరగతి కార్మిక వర్గాన్ని మోసం చేశారని ఆరోపించారు. మియాపూర్ లోని అనేక భూములతో పాటు ఈ 100, 101 సర్వే నెంబర్లలోని భూమి ప్రజలకు దక్కాలని ఆనాటి యంసిపిఐ(యు)ఉద్యమం తాండ్ర కుమార్ నాయకత్వంలో స్టాలిన్ నగర్, ముజాఫర్ అహ్మద్ నగర్ లను ఏర్పాటు చేసి ప్రజలకు నివాసాలు ఏర్పాటం జరిగిందని గుర్తు చేశారు. ప్రాంతంలో భూ బకాసురుల కబంధ హస్తాలలో చిక్కుకుపోయి అనేక ప్రభుత్వ భూమి అపార్ట్మెంట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారాలకబ్జాలకు గురి అయిందని భూమిని రక్షించడానికి యంసిపిఐ (యు) నాయకత్వం అనేక త్యాగాలు చేస్తూ జైలుకు కేసులు పెట్టించుకోవడం జరిగిందని అనప్పటికీ ఇది పేదలకు ఇళ్ల స్థలాల కింద దక్కించాలని పోరాటాలు జరిగాయని ఇది రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని గత రాష్ట్ర ప్రభుత్వాల పాలనలాగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉంటే పేద ప్రజలకు న్యాయం జరగదని అన్నారు.ఆర్థిక వనరులను సమకూర్చడంతోనే సంక్షేమం జరిగితే ప్రజలకు ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయలేక ప్రభుత్వ భూములను అమ్మకాలు పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములు ఆమ్మకం కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం కాపాడాలని ప్రజల నివాసాలు నిలబెట్టడానికి కృషి చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. మియాపూర్ 100,101 లలోని 550 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకూడదని ఈ భూమిలో స్టాలిన్ నగర్ ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీవాసుల నివాసాలకు ఇంటి పట్టాలు ఇచ్చి చట్టబద్ధత చేయాలని, మిగులు భూమిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలని ప్రభుత్వ భూమిని అమ్మితే ప్రజా పోరాటాలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల అమ్మకమే రాష్ట్ర ప్రభుత్వ పనిగా ఉందని ప్రజల ప్రయోజనాలు పక్కన పెట్టారని కార్యక్రమానికి హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జి నరసింహారావు అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉన్నారని అన్నాడు విద్యుత్ చార్జీలు పెంచడంతోపాటు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించారని హైటెక్ పాలనను అరిచేతుల్లో చూపుతున్నట్లు ఆనాడు ప్రజలను అణిచివేశారని ఈనాటి రేవంత్ రెడ్డి ఆయన శిష్యుడే కాబట్టి ప్రజలకు మేలు చేయలేని విధంగా ఆయన గుణగణాలు ఉన్నాయని ప్రభుత్వ భూముల జోలికి వస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు జే.వి చలపతిరావు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా ఇక్కడ నివాసాలు ఉంటున్న పేద ప్రజల పట్ల కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా త్యాగాల పూరితంగా పోరాటాలు చేసిందని ఆ పోరాటాలు మరిచిన గత ప్రభుత్వాలు ఏమి చేయలేక పోయాయని ఈనాడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్పి హక్కులు సాధించుకుంటారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల ద్వారా ఆదాయాన్ని తీయాలని వారి ప్రయోజనాల కోసం వినియోగించి ఇక్కడ నివాసాలకు చట్టబద్ధత చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హన్మేష్ మాట్లాడుతూ.. ఈ వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి రియల్ స్టేట్ వ్యాపారులకు వరం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముందస్తుగానే భూమిని అమ్మేస్తున్నట్టు ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు విధానాన్ని ప్రకటించుకుందని హైదరాబాద్ మహానగరంలో ఈ భూమి రియల్ ఎస్టేట్ కబంధ హస్తాలకు వెళ్లకుండా ప్రజల అవసరాల కోసం వినియోగించాలని ఇక్కడ నివాసాలు ఉన్న కాలనీలలో ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఇండ్ల జోలికి రాష్ట్ర ప్రభుత్వం రాకూడదని అలా జరిగితే ప్రజలు పోరాటాలు చేయడానికి చైతన్యవంతులుగా ఉన్నారని అన్నారు. ఎస్ యుసిఐ(సి)రాష్ట్ర కమిటీ సభ్యులు జానీ పాషా మాట్లాడుతూ.. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టమని రెడ్ కార్పెట్ పరిచి మరి ఆహ్వా నిస్తున్నారని అందుకే ఇలాంటి ప్రజలకు చెందవల సిన ఇలాంటి భూమిని పెట్టుబడిదారులకు దార దత్తం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అలాంటి జరిగితే రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించు కుంటుందని అన్నారు. యంసిపిఐ (యు) పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, మోర్తాల చందర్రావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, కుంభం సుకన్యలు ప్రసంగించారు. ఇం కా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.తుకారాం నాయక్, పానుగంటి నరసయ్య, రవి,తిరుపతి,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు అంగడి పుష్ప, తాండ్ర కళావతి,కర్ర దానయ్య ఇస్లావత్ దశరథ్ నాయక్,పల్లె మురళి, సిపిఎం రంగారెడ్డి జిల్లా నాయకులు సి శోభన్, కృష్ణ, మరియు జి శివాని,డి. శ్రీనివాసులు, మహేష్,ఎన్ నాగభూషణం, డీ.కే నారాయణ, సూర్తనా బేగం,రజియా బేగం,ఎం రాణి, ఎన్ గణేష్, కొడిపాక రాజు,యం. శ్రీకాంత్ పాల్గొన్నారు.





జవహర్‌నగర్
డంపింగ్ యార్డ్ సమస్యపై అఖిలపక్ష సమావేశం

ప్రజా సమస్య పరిష్కారమే లక్ష్యం
పార్టీలకతీతంగా ఐక్య పోరాటం చేయాలి
తోటకూర వజ్రేష్ యాదవ్
డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి 108 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రతిపాదన



వాస్తవం : మేడిపల్లి : జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న దుర్వాసన, పర్యావరణ కాలుష్యం, ప్రజా రోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధించడమే లక్ష్యంగా మంగళవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో నాగారంలోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, వేలాది మంది ప్రజల జీవనానికి, ఆరోగ్యానికి సంబంధించిన కీలకమైన ప్రజా సమస్య అని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఐక్యంగా పోరాటం చేయాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం 108 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దశలవారీగా పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతిపాదించారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, స్థానిక ప్రజలను సమన్వయం చేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని చర్చించారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధించే దిశగా పార్టీలకతీతంగా ఐక్య పోరాటం కొనసాగించాలని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ మాస్ లైన్ గడ్డం సదానందం, సిపిఎం పి సత్యం,టీజెఎస్ జిల్లా అధ్యక్షులు మారం లక్ష్మారెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, దమ్మైగూడ జేఏసీ చైర్మన్ శంకర్ నాయక్,జవహర్ నగర్ జేఏసి కన్వీనర్ షేక్ షావలీ గారు,జేఏసీ నాయకులు సామీ రెడ్డి,సంజీవ రెడ్డి, స్వర్ణ, కేపీ చారీ, తెలంగాణ రక్షణ సమితి పార్టీ అధ్యక్షురాలు మేక లలిత యాదవ్, దమ్మైగూడ డివిజన్ అధ్యక్షులు ముప్పు రామ రావు, జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షురాలు మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,చంద్రపురి కాలనీ,డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,కీసర డివిజన్ అధ్యక్షులు స్వప్న విజయ్ రెడ్డి,బి ఆర్ ఎస్ మాజీ ఛైర్మెన్ ప్రణీత,మాజీ మేయర్ కావ్య,నాగారం మాజీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, జవహర్ నగర్ బిఅరెస్ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ గారు, దమ్మైగూడ టీడీపీ అధ్యక్షులు కృష్ణ రావు, డీసీసీ సెక్రెటరీ పంగ హరిబాబు,శ్రీకాంత్ రెడ్డి, సదానంద, సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు, యాదగిరి గౌడ్, వెంకట్ రెడ్డి,రమేష్, హరి గౌడ్, శ్రీహరి గౌడ్,జేఏసీ నాయకులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు

కల్వచర్ల గ్రామంలో
విద్యుత్ సమస్యకు పరిష్కారం

సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి చొరవతో విద్యుత్ స్తంభాలు,వీధి దీపాల ఏర్పాటు



వాస్తవం : రామగిరి :

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని గొల్లపల్లె, కౌండిన్యనగర్ ప్రాంతంలో నూతన మీటర్ కనెక్షన్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన పనులు చేపట్టారు.నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి,విద్యుత్ లైన్లు వేయడంతో పాటు వీధి దీపాలను సైతం ఏర్పాటు చేశారు.కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమార స్వామి ప్రత్యేక చొరవతో కొత్త మీటర్ కనెక్షన్ మంజూరు చేయించి, సంబంధిత విద్యుత్ పనులు పూర్తి చేయించి స్థానికులకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తీసుకు వచ్చారు.దీంతో గొల్లపల్లె,కౌండిన్యనగర్ ప్రాంతంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు, వీధి దీపాల ఏర్పాటుతో రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలు తురు అందించనున్నారు.గ్రామంలోని ప్రతి ప్రాంతానికి అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి తెలిపారు. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన సర్పంచ్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ ఆకుల శ్రీనివాస్,వార్డు సభ్యు లు,కరెంట్ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పైలాన్ తొలగింపుపై నిరసన

రామగుండం అభివృద్ధి ఆనవాళ్లను
తొలగించడంపై తీవ్ర ఆగ్రహం
బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అక్రమ అరెస్ట్

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి



బీఆర్ఎస్ పార్టీ హయాంలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా విడుదలైన నిధులకు నిదర్శనంగా లేబర్ కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పైలాన్ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు తొలగిస్తున్న వైఖరిని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రామగుండం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు గుర్తుగా, మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా నెలకొల్పిన పైలాన్‌ను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ హరీష్ రెడ్డి ఆందోళన చేపట్టారు. అభివృద్ధి పనులకు నిదర్శనంగా నిలిచిన కట్టడాన్ని తొలగించడం మున్సిపల్ అధికారుల అనాలోచిత చర్యగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా పైలాన్ తొలగింపు వ్యవహారంపై నిరసన వ్యక్తం చేసిన వ్యాళ్ల హరీష్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన చారిత్రక ఆనవాళ్లను తొలగించడాన్ని బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ నాయకులను అరెస్టు చేయడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.అభివృద్ధి ఆనవాళ్లను చెరిపివేయాలనే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని పార్టీ శ్రేణులు స్పష్టం చేశాయి.

రైతుబంధు, కళ్యాణలక్ష్మికి నిధులివ్వరు
పార్టీ సభలకు కోట్ల ఖర్చా?

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాచారం కనకయ్య డిమాండ్

వాస్తవం : జగదేవపూర్



ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి సు మారు 3 వేల మందిని తరలించారని, ఒక్కొక్కరికి రూ. 10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం సుమారు రూ. 3 కోట్ల ప్రజాధనం ఖర్చ యినట్లేనని జగదేవ్‌పూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నా యకుడు దాచారం కనకయ్య ప్రశ్నించారు. జగదేవ పూర్‌లోని ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ సమా వేశానికి వెళ్లిన వేలాది మందితో తెలంగాణ ప్రజలకు కలిగిన ప్రయోజనం ఏమిటని ప్రశ్నిం చారు. ఇంత భారీ మొత్తాన్ని ఖర్చు చేసే బదులు ఆ నిధులను రైతుబంధు, కళ్యాణలక్ష్మి లేదా ఇతర ప్రజా సంక్షేమ పథకాలకు విని యోగిస్తే ఎంతోమంది రైతులు, పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరేదని అన్నారు.

సర్ ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగబద్ధమైనది

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఐటీ సెల్ ఇంచార్జి కిషోర్ రెడ్డి

వాస్తవం : పఠన్కాబాద్ :

సర్ ప్రక్రియ పూర్తిగా రాజ్యాంగబద్ధమైనదని, ఎన్నికల జాబితాను ఎలాంటి గందరగోళం లేకుండా పారదర్శకంగా నిర్వహించడమే దీని లక్ష్యమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, ఐటీ సెల్ ఇంచార్జి కిషోర్ రెడ్డి అన్నారు. సర్ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న దుష్ప్రచారంపై హుస్నాబాద్ పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మేధావుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల మంది పేర్లను తొలగించాలంటూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ,ఇతర విపక్షాలు చేస్తున్న ఆరోపణలు కేవలం తప్పుడు ప్రచారమేనని అన్నారు. ఈ రకమైన ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ దేశంలో కొత్తది ఏమీ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కూడా పదిసార్లు ఇలాంటి ప్రక్రియలు జరిగాయని స్పష్టం చేశారు. 1953 ఇప్పటివరకు 12 సార్లు సర్ ప్రక్రియ జరగగా ఇందులో రెండు మినహా మిగిలినవన్నీ కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. ఒకటికంటే ఎక్కువ చోట్ల ఓట్లు కలిగిన వారు మరణించిన వ్యక్తులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు మరియు దేశంలోకి అక్రమంగా వచ్చిన విదేశీ చొరబాటుదారుల ఓటర్లు మాత్రమే ఈ ప్రక్రియ ద్వారా తొలగిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.



ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే కొనసాగించాలి

మన్నే గోవర్ధన్ రెడ్డి

వాస్తవం బాజుబ్లిహిల్స్.


విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించకుండా, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ఈఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన కోర్టు సమావేశంలో మాజీ మంత్రి గుంటగండ్ల జగదీశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి .ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ నుంచి కాపాడాలని, ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే విద్యుత్ ఉత్పత్తి, సరఫరా కొనసాగించాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

వాస్తవం :శంకరపట్నం : నవంబర్ 3 :

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.తహసీల్దార్ సురేఖ,ఎంపీడీవో అనిత,మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ లకు వినతిపత్రాలు అందజేశారు.మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను కోరారు.మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు కేవలం వ్యక్తిగత సమస్యలు మాత్రమే కావని, రాష్ట్ర విద్యావ్యవస్థ అభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు న్యాయమైన సర్వీస్ సౌకర్యాలు, ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.ప్రభుత్వం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు డా. మహేందర్ కట్కూరి, సతీష్ కుమార్, శివశంకర్, రమణారెడ్డి, నాగమణి, ఎన్. రజిత, స్వప్న, అనిత, జ్యోతి, రాధా, కంప్యూటర్ ఆపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు జంక్ ఫుడ్ వద్దు

అంగన్ వాడీ ల్లో లభించే బలావర్ధక ఆహారమే ముద్దు

వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని 23వ వార్డు పరిధిలోని అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్ వాడీ పిల్లలకు జంక్ ఫుడ్ వద్దు బలావర్ధన ఫుడ్ మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక వార్డు కౌన్సిలర్ బోనాల సాగరిక- శివ,వేములవాడ అంగన్ వాడీ సూపర్‌వైజర్, అంగన్ వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయాలు, వార్డు ప్రజలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

గడ్డం వేణుగోపాల్ రెడ్డి

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

వాస్తవం : మాడుగులపల్లి



మాడ్గులపల్లి మండలం లోని అర్హులైన పట్ట భద్రులందరూ నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఈనెల 6న ఎమ్మెల్సీ ఓటరు నమోదు ముగుస్తుండగా అర్హులైన పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల హక్కులు, విద్యావంతుల గొంతుకను ప్రజాస్వామ్య వేదికపై వినిపించేందుకు ఓటు హక్కు ఎంతో కీలక మని ఆయన పేర్కొన్నారు.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసు కొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు.ఈ అవకాశాన్ని అర్హులైన పట్టభద్రులందరూ వినియోగించుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియపై తమ పరిది, లోని వారికి కూడా అవగాహన కల్పించాలని గడ్డం వేణుగోపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మెకు

టీడీపీ సంఘీభావం

ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి.. వేతనాలు పెంచాలి



వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరుణగరి జ్యోత్న్న డిమాండ్ చేశారు.పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఆమె సంఘీభావం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్, టీడీపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతితో కలిసి సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా జ్యోత్న్న మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళా ఉద్యోగులకు కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విధుల్లో ఉండగా ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్, కోటగిరి పాపయ్య, మహిళా నాయకురాళ్లు షరీఫా, అంజలితో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు పాల్గొన్నారు

పౌనూర్‌లో గౌడ కులస్తులకు

కాటమయ్య కిట్ల పంపిణీ



వాస్తవం : జైపూర్, నవంబర్ 3:

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద పౌనూర్, శివ్వారం గ్రామాల గౌడ సంఘాల సభ్యులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.పౌనూర్ గ్రామ సర్పంచ్ వేముల సుధా తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు. మరియు బీసీ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ఈ కిట్లను గౌడ సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌనూర్ గౌడ సంఘం, శివ్వారం గౌడ. వేలాలగౌడ్ సంఘాలకు చెందిన గౌడ సభ్యులు పాల్గొన్నారు.గౌడ కులవృత్తిని ప్రోత్సహించడంతో పాటు, వృత్తిలో నిమగ్నమైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఉపయోగపడేలా కాటమయ్య కిట్ల పంపిణీ చేపట్టడం పట్ల గౌడ సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నీరటి రాజేశ్వరి . క్రాంతి కిరణ్ శ్రీధర్. ఆప్కార్ సిఐ సాయిబాబా గౌడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సన్నూర్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి

ప్రత్యేక చర్యలు

ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



వాస్తవం : రాయపర్తి

రాయపర్తి మండలం సన్నూర్ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం వారు ఆలయాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్ అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని దేవాలయాలు, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్ సునీత, జెడ్పీ సీఈఓ వసంత, డీఆర్‌డీఓ నాగ పద్మజ, ఆర్డీఓ సుమ, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు

గాదె వివేక్ రెడ్డి

వాస్తవం : మాడుగులపల్లి :

మాడ్గులపల్లి మండలంలోని అర్హులైన పట్టభద్రులందరూ నల్గొండ--ఖమ్మం--వరంగ ల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ఈనెల 6న ఎమ్మెల్సీ ఓటరు నమోదు ముగు స్తుండగా అర్హులైన పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గాదె వివేక్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారుపట్టభద్రుల సమస్య లు, నిరుద్యోగుల హక్కులు, విద్యావంతుల గొంతుకను ప్రజాస్వామ్య వేదికపై వినిపించేందుకు ఓటు హక్కు ఎంతో కీలకమని ఆ యన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్ర జాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు.ఈ అవకాశాన్ని అర్హులైన పట్ట భద్రులందరూ వినియోగించు కోవాలని, ఓటరు నమోదు ప్రక్రియపై తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.



అక్కన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

వచ్చే వర్షాకాలం నాటికి గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా రైతులకు నీరు అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

వాస్తవం : హుస్నాబాద్





హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వచ్చే వర్షాకాలం నాటికి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి కాలువల ద్వారా సాగు నీరు అందించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలంలో గల కుందనవానిపల్లి, చౌటకుంట తండా, గౌరవెల్లి, బొడిగపల్లి గ్రామాల్లో సీపీఐ కార్యకర్తలు, రైతులతో కలిసి పర్యటించి ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి,రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంద పవన్, పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కరువు విలయతాండవం చేస్తుందని, కరువు పరిస్థితుల్లో జిల్లాలో ఉన్న 27 మండలాలను కరువు మండలాలుగా గుర్తించవలసిన అవసరం ఉందన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతులు తీవ్రమైన కరువు వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భూగర్భ జలాలు అడుగంటిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. మరోపక్క కరెంటు సరైన సమయానికి రాకపోవడం వల్ల వందలాది ఎకరాలలో వరి, మొక్కజొన్న, పత్తి వంటి పంటలు ఎండిపోయి రైతులు విపరీతమైన పెట్టుబడి పెట్టి నష్టాల్లో కూరుకుపోయారని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని అక్కన్నపేట మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి ఆదుకోవాలని అన్నారు. ఎకరాకు రూ. 50 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, అధికారులు కేవలం ఏసీలకే పరిమితం కాకుండా వారిని పురమాయించి క్షేత్రస్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో పశువులకు, మనుషులకు నీరు త్రాగడానికి ఇబ్బందికరంగా మారే పరిస్థితి ఉండడంతో అధికారులు గ్రామాలలో ఉంటూ పర్యవేక్షించే విధంగా చూడాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు కు 19 సంవత్సరాలైనా మోక్షం లభించడం లేదని,నత్త నడక కొనసాగుతున్న కారణంగా వెంటనే ప్రాజెక్టును పూర్తి చేసేలాగా చర్యలు చేపట్టి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నారు. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా నియోజకవర్గంలోని గ్రామాలలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలని తెలిపారు. కనీసం గౌరవెల్లి ప్రాజెక్టును వచ్చే వర్షాకాలం నాటికైనా పూర్తి చేసి రైతులకు కాలువల ద్వారా నీరు అందిస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు. ఇందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులచే ప్రణాళికలు చేయించి పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు.

నగరంలో 24/7 తాగునీటి సరఫరాకు చర్యలు

రూ.100 కోట్లతో ఎనిమిది ఉపరితల జలాశయాలు, కొత్త పైప్‌లైన్ల నిర్మాణం

నర్సింగ్ కళాశాల ఆవరణలో రూ.2 కోట్లతో జలాశయ నిర్మాణానికి భూమిపూజ

వాస్తవం : గోదావరిఖని





రామగుండం నగరంలో నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి ప్రజలకు 24 గంటల పాటు తాగునీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు నగరపాలక సంస్థ పరిధిలోని 11వ డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల ఆవరణలో ఉపరితల జలాశయ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ కారెంగుల రమ్య ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు ఈ నిధులతో రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిది ఉపరితల జలాశయాలతో పాటు కొత్త పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వివరించారునర్సింగ్ కళాశాల ఆవరణలో సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఉపరితల జలాశయం 8 లక్షల లీటర్ల సామర్థ్యంతో ఉంటుందని దీని ద్వారా సుమారు 10 వేల మంది జనాభాకు తాగునీటి అవసరాలు తీరనున్నాయని పేర్కొన్నారు ఈ నిర్మాణ పనులను ఏడాది లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారుఇందిరానగర్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారంఅనంతరం తన కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న 46వ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్‌లో మరో కార్యక్రమం నిర్వహించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను మేయర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామగుండం నగరంలోని ప్రతి వీధిలో చివరి ఇంటి వరకు అంబులెన్స్ వెళ్లేలా రహదారులు నిర్మించడంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) రక్షిత మంచినీటి సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.నగర నడిబొడ్డున ఉన్నప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇందిరానగర్ సమస్యలతో సతమతమైందని పేర్కొన్నారు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్నికైన తర్వాత ఈ ప్రాంతంలో స్టార్మ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి, దానిపై జాలీ ఏర్పాటు చేయించారని తెలిపారు గతంలో నడవడానికి కూడా ఇబ్బందిగా ఉన్న ఇందిరానగర్ సంజయ్‌నగర్ ప్రాంతాల్లో రోడ్లు యూజీడీ నూతన వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని వివరించారు46వ డివిజన్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు స్థానిక ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మేయర్ పేర్కొన్నారు.ఈ రెండు కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దాసరి సాంబమూర్తి వడ్లూరి రవి, నాయకులు దాసరి విజయ్ కల్వల రంజిత్ కన్నూరి శంకర్ నగరపాలక సంస్థ ఏఈ మీర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు

భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచాలి

భూ భారతి దరఖాస్తులు పరిష్కరించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

అధికారులతో సమీక్ష

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియలో వేగం పెంచాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతి, భూ భారతి దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లాలో భూముల రీ సర్వే కొనసాగుతున్న ప్రక్రియపై ఆరా తీశారు. రుద్రంగి మండలం రుద్రంగి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి, గంభీరావుపేట మండలం ఖుర్ద లింగంపల్లి, కోనరావుపేట మండలం మర్తన పేట, సిరిసిల్ల మండలం పెద్దూరు, చందుర్తి మండలం ఎన్గల్, వేములవాడ అర్బన్ మండలం తెట్టెకుంట, తంగళ్లపల్లి మండలం తంగళ్లపల్లి, వేణుగోపాల పూర్, వేములవాడ రూరల్ మండలం రుద్రవరం, ముస్తాబాద్ మండలం గూడూరు, మొర్రాపూర్, బోయినపల్లి మండలం వర్దవెల్లి, కొదురుపాక, ఇల్లంతకుంట మండలం జవారిపేట, ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేటలో భూముల రీ సర్వే కొనసాగుతుందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామాల సరిహద్దు సర్వే సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ, అటవీ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా చేపట్టాలని, భూములకు సంబంధించిన సమాచారం పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా అధికారి, డీఐలు, తహసీల్దార్లు భూముల రీసర్వే చేపడుతున్న గ్రామాలలో పర్యటించి, ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. భూములకు సంబంధించిన సమాచారం తప్పులు లేకుండా, పకడ్బందీగా సేకరించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారుల సేవలు వినియోగించుకోవాలని సూచించారు. భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈసమావేశంలో సిరిసిల్ల ఆర్ డి ఓ శ్రీధర్ బాబు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్లు, డీఐలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆ మూడు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

సీఎం రేవంత్ రెడ్డికి

విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం

వాస్తవం : హుస్నాబాద్



ఎల్ నినో ప్రభావంతో సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నా యని, కరువు పరిస్థితుల కారణంగా ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ఈ 3 మండలాలను కూడా కరువు మండలాలుగా గుర్తించి ప్రకటించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం లేఖ రాశారు. ఎల్ నినో ప్రభా వంతో వర్షాలు సరిగా కురవకపోవడంతో ఆ యా మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్ప డ్డాయని, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు సైతం ఎదురయ్యే అవకాశం ఉందని మంత్రి తన లేఖలో పేర్కొ న్నారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని మొత్తం ఏడు మండలాల్లో ఇప్పటికే రెండు మం డలాలను మాత్రమే కరువు మండలాలుగా గుర్తించారని, మిగిలిన ఐదు మండలాల్లోనూ తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిద్దిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని సీఎం ను కోరారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తమ మండలాలను కరువు మండలాలుగా ప్రక టించాలని కోరుతూ ఆయా మండలాలు, గ్రామాల్లో ప్రజలు ఏకగ్రీవ తీర్మానాలు చేస్తు న్నారని మంత్రి తెలిపారు.ప్రజలు, రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని హు స్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరువు మండలాలుగా గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

మహిళ, కుమార్తె అదృశ్యం

భర్త ఫిర్యాదుతో కేసు నమోదు

ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

వాస్తవం : మాడుగుల



మాడ్గులలో వివాహ వేడుకకు వచ్చిన మహిళ తన కుమార్తెతో కలిసి అదృశ్యమైన ఘటనపై మాడ్గుల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మహిళ ఆచూకీ కోసం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఆమనగల్లు గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ రామస్వామి ఫిర్యాదు మేరకు,ఆయన అన్న గుగ్గిళ్ళ సుందర్‌పాల్ కుమార్తె వివాహం 2025 అక్టోబర్ 29న మాడ్గులలో జరిగింది. ఈ వివాహానికి రామస్వామి తన భార్య గుగ్గిళ్ళ సుమలత (28), ముగ్గురు పిల్లలతో కలిసి హాజరయ్యారు. ఈ క్రమంలో నవంబర్ 2న వివాహానికి వచ్చిన బంధువులు, సుమలత మధ్య చిన్న గొడవ జరగడంతో ఒకరినొకరు మాటలు అనుకున్నారు. భర్త కలగజేసుకొని భార్యను మందలించడంతో మనస్తాపానికి గురైన సుమలత, అదే రోజు రాత్రి 8 గంటల సమయంలో మాడ్గులలోని కాటమయ్య గడ్డలో ఉన్న తన బావ ఇంటి నుంచి ఎవరికీ చె ప్పకుండా ఇద్దరు పిల్లలను అక్కడే వదిలి, కుమార్తెను వెంట తీసుకొని వెళ్లిపోయిం ది. అప్పటి నుంచి ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించకపోవడంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు మాడ్గుల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి: అదృశ్యమైన మహిళ గుగ్గిళ్ళ సుమలత మరి యు ఆమె కుమార్తె ఆచూకీ గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే మాడ్గుల పోలీస్ స్టేషన్‌కు 8712662674 నంబర్‌కు తెలియజేయాలని పోలీసులు తెలిపారు

సమాజానికి తిరిగి ఇవ్వడంలోనే సంతోషం

మంగళారం బాబురావు



వాస్తవం : రాజేంద్రనగర్

సమాజంలో బ్రతుకు పాఠాలు నేర్పిన పాఠశాలకు తిరిగి ఏదో మంచి చేయాలనే ఉద్దేశంలోనే సంతోషం ఉందని పూర్వ విద్యార్థి మంగళారం బాబురావు అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ప్రేమావతి పేట్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఆయన 50వేల రూపాయల విలువగల ఆడియో సిస్టంను విరాళంగా ఇచ్చారు.ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని ఇప్పుడు ప్రభుత్వ సంస్థలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నానని బాబురావు తెలిపారు. విద్యార్థులు పాల్గొనే ప్రార్థనకు, ప్రకటనలకు, సంస్కృతిక కార్యక్రమాలు,క్రీడల సమయంలో ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో తన వంతు సహాయంగా సౌండ్ సిస్టంను విరాళంగా ఇచ్చానన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పి.మల్లేష్ యాదవ్,గోల్కొండ రాజ్ కుమార్,ఎడ్ల కాడి సూర్యం, చంద్ర శేఖర్,బి.ఆర్.సుమన్,సురేష్,మోజస్,నరేష్,రవి,జనార్ధన్,శ్రీనివాస్,టీచర్లు దాసరి సరిత, గాయత్రీ, అంగన్వాడీ టీచర్ వినోద, తదితరులు పాల్గొన్నారు.

సాగు భూమి సంరక్షణపై

రైతులకు అవగాహన



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో మంగళవారం యాసంగి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో క్రాప్ హాలిడే అంశాన్ని పరిశీలించాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు.వరి లో పంట అవశేషాలని కాల్చవద్దని, వాటిని భూమిలోనే కలియదున్నడం ద్వారా సేంద్రియ కార్బనం పెరుగుతుందని తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట సాగు చేసి లాభాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్, గ్రామ సర్పంచ్ పులి సత్యం గౌడ్, వ్యవసాయ ఎడిఎ రామారావు, మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దుర్గరాజు, ఎంపీడీవో ఎల్ రాధ, తహశీల్దార్ భూపతి, మండల పశు వైద్య అధికారి అభిలాష్, విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ పృథ్వీ, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ , విద్యుత్, నీటిపారుదల అసిస్టెంట్ ఇంజనీర్ మయూరి, ఉపాధి హామీ, వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఆ స్పీడ్ బ్రేకర్ రక్షించడానికా?.. శిక్షించడానికా?

వాస్తవం : కాసిపేట

మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, ముత్యంపల్లి గ్రామం నుంచి మందమర్రి కి పోయే ప్రధాన రహదారి,దాని చివర నాలుగు రహదారులు కలిసే ఈ రోడ్ వద్ద, ప్రతి రహదారికి స్పీడ్ బ్రేకర్ నిర్మించడం జరిగింది.కానీ ఆ స్పీడ్ బ్రేకర్ ఉండాల్సిన ఎత్తుకంటే ఎక్కువ ఎత్తులో ఉండడం వలన అది ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలగ జేస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. స్పీడ్ బ్రేకర్ లు ఎక్కువ ఎత్తులో ఉండడం వలన ద్విచక్ర వాహనాలు స్పీడ్ బ్రేకర్ మీద నుంచి వెళ్లేటప్పుడు బైక్ ఇంజన్ కి స్పీడ్ బ్రేకర్ తగిలి తమ వాహనాలు చెడిపోతున్నాయని, దానివలన ద్విచక్ర వాహనదారులు స్పీడ్ బ్రేకర్ పక్క నుంచి రోడ్డు దిగి ప్రయాణించడం జరుగుతుందని ,మరియు భారీ వాహనాలు హెవీ లోడ్ తో ఆ స్పీడ్ బ్రేకర్ మీద నుంచి వెళ్లడం వలన తమ వాహనాల కట్టలు విరిగి తీవ్ర నష్టానికి గురి చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. దీనికి గల కారణం, స్పీడ్ బ్రేకర్ ముందు ఉంది అనే సంకేతాలైన జీబ్రా చారలు లేకపోవడం, స్పీడ్ బ్రేకర్ కి సంబంధించిన బోర్డు లేకపోవడం, మరియు ఆ ఎక్స్ రోడ్డు వద్ద హై మాస్ట్ లైట్ లేకపోవడం వలన రాత్రిపూట ప్రయాణించే వారికి అసలు అక్కడ స్పీడ్ బ్రేకర్ ఉందని తెలియక వేగంగా వచ్చిన వాహనాలు సడన్గా స్పీడ్ బ్రేకర్ కి గుద్దుకొని చాలామంది ప్రయాణికులు కింద పడుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ స్పీడ్ బ్రేకర్ ల వలన ప్రయాణికులకు ఉపయోగాలకంటే ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయని ఇకనైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను స్వయంగా పరిశీలించి ఎక్స్ రోడ్డు వద్ద హైమాస్ట్ లైట్ ని, ఏర్పాటు చేయాలని, అదేవిధంగా జీబ్రా క్రాసింగ్ లైన్స్ మరియు స్పీడ్ బ్రేకర్ కి సంబంధించిన బోర్డ్ లను నిర్మించి ప్రయాణికులకు తాము వెళ్లే రహదారిలో, స్పీడ్ బ్రేకర్ ఉందని ముందే తెలిసేలాగా ఈ విధమైనటువంటి సంకేతాలు నిర్మించడం వలన ప్రయాణికులు ముందుగానే జాగ్రత్త పడతారని, తద్వారా ప్రయాణికులకు మరియు వారి వాహనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని తెలియజేశారు.





కబ్జాకు గురైన కడుపేద వాడి భూమి

అధికార బలంతో దొంగ రిజిస్ట్రేషన్

ఎంత అర్థించినా కరుణించని అధికారులు

బాధితుడు క్షత్రియ కమల్ ప్రెస్ మీట్‌లో పలు ఆరోపణలు

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 57వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ చెందిన క్షత్రియ కమల్ తండ్రి గోపి తల్లి పద్మల స్థలం వివాదం ఆరు నెలల నుండి వివాదాస్పదంగా కొనసాగుతూ నేడు తెరపైకి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఎన్టీఆర్ నగర్ లో సుమారు గత 50 60 సంవత్సరాల నుండి ఆ స్థలంలో నివాసం ఉంటున్న క్షత్రియ గోపి వాళ్ల తండ్రుల కాలం నుండి జీవిస్తున్నారని ఆ తర్వాత తన భార్యతో కలిసి జీవనం కొనసాగుతూ ఉన్న క్రమంలో వాళ్లకి ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో ఒక కొడుకుకి పెళ్లి కాగా ఇంకో కొడుకు పెళ్లి చేయాలని ఆలోచనతో వారు ఎన్నో ఏళ్ల నుంచి ఉంటున్న ఇంటి ముందరి స్థలంలో గతంలో వారు స్నానాలు చేయడానికి ఒక బాత్రూమ్ ఉండగా దాన్ని తొలగించి ఆ స్థానంలో ఒక రూము వేయాలని ఆ స్థలాన్ని చదును చేసి రూము నిర్మాణం పనులు మొదలు పెడుతున్న క్రమంలో స్థలానికి ఆనుకొని పక్కనే ఉన్న ప్రభు సాగర్ అనే వ్యక్తి అట్టి నిర్మాణాన్ని అడ్డుకొని రూమ్ పునాదిని నిర్మాణాన్ని తన కుటుంబ సభ్యులతో కలిసి నిర్మాణాన్ని చెల్లాచెదరుచేసి క్షత్రియ కమల్ కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. దాంతో దిక్కుతోచని పరిస్థితులలో క్షత్రియ కమల్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా సదర్ స్టేషన్ ఇన్స్పెక్టర్



విచారణ జరిపి ఇరువర్గాలను పిలిపించి ఎవరి హద్దులో వాళ్లు ఉండాలని సూచించి నిర్మాణం జరిగిన సంఘటన స్థలానికి పోలీసు వారిని పంపించగా అక్కడ చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు ఆ స్థలము క్షత్రియ కమల్ వాళ్లదేనని చెప్పడంతో పోలీసులు వెనిదిరిగి వెళ్లారు. తదుపరి పోలీస్ స్టేషన్ కి అధికార పార్టీ కార్పొరేటర్ నాయకులు రావడంతో శీను మొత్తం రివర్స్ అయింది. ఫిర్యాదు చేసిన క్షత్రియ కమల్‌కు నచ్చజెప్పి పంపించారు. అధికార కార్పొరేటర్ సన్నిహితుడైన ప్రభు సాగర్ అట్టి స్థలాన్ని కబ్జా చేసిన స్థలాన్ని దొంగ రిజిస్ట్రేషన్ చేయించారు. దీంతో క్షత్రియ కమల్ అటు తాసిల్దారుని పోలీస్ ఏ.సి.పి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆశ్రయించి ఫిర్యాదు చేసిన ఎటువంటి న్యాయం జరగకపోవడంతో మంగళవారం రోజు నాడు రామగుండం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తన బాధని వెల్లుబుచ్చాడు.



రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలి

ఒక్కరికి 12 కేజీల బియ్యం ఇవ్వాలి

పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలి

అక్రమ కొరత సృష్టిస్తూ బియ్యం ధరలు పెంచుతున్న దళారీలపై చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్

వాస్తవం : సిరిసిల్ల

రేషన్ దుకాణల ద్వారా ప్రభుత్వం 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ కోరారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహిస్తూ... పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణ చర్యలు భాగంగా ఒక్కరికి 12 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా అందించాలనే అక్రమ కొరత సృష్టిస్తూ బియ్యం ధరలు పెంచుతున్న దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సందర్భంగా జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ ...ఎల్ నినో ప్రభావంతో మన రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదు అయింది దీని ఆసరా చేసుకొని బడా పెట్టుబడిదారులు దళారులు నిత్యవసర వస్తువులను బ్లాక్ చేసి విపరీతంగా ధరలను మార్కెట్లో పెంచడం జరుగుతుంది. వీరి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దేశంలో ఎక్కడైనా ఎప్పుడైనా కరువు కాటకాలు ఏర్పడి తే ప్రజలకు మూడు నాలుగు సంవత్సరాల వరకు ఆహారం కొరకు ఇబ్బంది రాకుండా ఎఫ్ సిఐ ద్వారా ఆహార ధాన్యాలను ప్రభుత్వం నీలువ చేస్తుంది. ఎలినోవా ప్రభావం ఏర్పడి రెండు మాసాలు కూడా కాలేదు కానీ పంటలు పండలేదని ధాన్యం కొరత వచ్చిందని బియ్యం పప్పు నూనెల ధరలు ధర విపరీతంగా పెరిగినాయి ప్రస్తుతం మార్కెట్లో కిలో జైశ్రీరామ్ బియ్యం ధర 120 పలుకుతుంది ఇంకా 200 వరకు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.ఇలా అడ్డు అదుపు లేకుండా ధరలు పెంచితే సామాన్య మానవుడు ఎలా బతికేది. మార్కెట్లో అక్రమ కొరత సృష్టించి విపరీతంగా పేద ప్రజల సొమ్మును రాజేస్తున్న బడా వ్యాపారవేత్తల పై దళారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి ఉండ చూసుకొని ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలు. ప్రకృతి పరంగా వచ్చే విపత్తులను అడ్డం పెట్టుకొని.విపరీతంగా దోపిడీకి పాల్పడుతున్నారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రజలు ప్రశ్నించాలని పెరుగుతున్న ధరలపై పోరాడాలని లేనిపక్షంలో పేద ప్రజలకు రెండు పూటలా కడుపునిండా తిండి దొరకని పరిస్థితి వస్తుందని అన్నారు .ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల, కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, రమేష్ చంద్ర, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, సిపిఎం జిల్లా నాయకులు. మిట్టపల్లి రాజమల్లు, సిరిమల్ల సత్యం,ఉడుత రవి, గోవిందు లక్ష్మణ్, ఒగ్గు గణేష్,ఎలిగేటి శ్రీనివాస్, దాసరి రూప, ఆడెపు రజిత, వడ్నాల వీరేశం, స్వర్గం శేఖర్, మచ్చ వేణు, సూర్యనారాయణ, బింగి సంపత్, కడారి శివ, రషీద్, లక్ష్మి, సందు పట్ల పోచమల్లు, తదితరులు పాల్గొన్నారు.

వేసవిలోనూ 'నిర్మల్'కి ఢోకా లేదు

ఎస్సార్ఎస్పీ వద్ద వైస్ చైర్మన్ అప్పాల గణేష్





ముందస్తు సమీక్ష

వాస్తవం : నిర్మల్

ఎల్‌నినో ప్రభావం భయపెడుతున్నా రానున్న వేసవిలో నిర్మల్ పట్టణ ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు రాకుండా మున్సిపల్ యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపడుతోంది.ఇందులో భాగంగా నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అధికారుల బృందంతో కలిసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టును (ఎస్సార్ఎస్పీ) క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ప్రాజెక్టులోని ప్రస్తుత నీటి నిల్వలు,వేసవిలో నీటి సరఫరాకు ఉన్న అవకాశాలపై ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు.నీటి నిల్వలు పుష్కలం.. ఆందోళన వద్దుప్రాజెక్టు సందర్శన అనంతరం వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి మాట్లాడుతూ.. ఎస్సార్ఎస్పీలో ప్రస్తుత నీటి మట్టాన్ని పరిశీలిస్తే నిర్మల్ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలకు ఎలాంటి ఢోకా లేదని స్పష్టం చేశారు.వేసవి కాలం ముగిసే వరకు సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. ఒకవేళ తీవ్ర ఎండల కారణంగా నీటి నిల్వలు అడుగంటినా,ఆ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్‌ను అధికారులతో చర్చించినట్లు ఆయన తెలిపారు.ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా పట్టణ ప్రజలందరూ తాగునీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాలని వైస్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా పైప్‌లైన్ లీకేజీల వల్ల లీటర్ల కొద్దీ నీరు వృథా కాకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. పట్టణంలో ఎక్కడైనా పైప్‌లైన్ పగిలినా లేదా నీరు వృథాగా పోతున్నా.. ప్రజలు వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో వైస్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు గోపు గోపి, పెండం శ్రీనివాస్, నాందేడపు చిన్ను, రఫీ, చెనిగరపు నరేష్, జకి, శ్రీకాంత్ యాదవ్ మరియు మున్సిపల్ డిఈ హరిభువన్ తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ నేచర్ చిన్న సినిమా

పెద్ద సందేశం



వాస్తవం : రామగిరి

హెల్పింగ్ నేచర్ చిన్న సినిమా ఎంతో సందేశం ఇచ్చిందని ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,ఎన్ సి పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ పేర్కొన్నారు.ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆదివార స్వామి క్షేత్రంలో డ్యాన్స్ మాస్టర్ దర్శకుడు పులిపాక దేవా దర్శకత్వం వహించిన హెల్పింగ్ నేచర్ అనే చిన్న సినిమాను మంగళవారం శ్రీ ఆది వరహాకి స్వామి క్షేత్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రజలకు సందేశం ఇచ్చే చిన్న సినిమాలు తీయాలని దీనికి తమ మద్దతు ఉంటుందని రాజు,శ్రీధర్ లు పేర్కొన్నారు.ఈ సినిమాలో సీనియర్ జర్నలిస్టు తమ పాత్రకు పూర్తిగా న్యాయం చేశాడని అన్నారు.నలుగురికి సందేశం ఇచ్చే సినిమాలు తీసి ప్రజలచే మన్ననలు పొందాలని వారి పేర్కొన్నారు.ఉన్నదాంట్లో నలుగురికి సహాయం చేయడమే హెల్పింగ్ నేచర్ అని ఇటువంటి సినిమాలు తీసి ప్రజలకు తెలిసేలా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్, కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,లొంగకేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూరు,ఉప సర్పంచ్ రఫీ సోహెల్,నటీనటుల పద్మలత,మడిపోజు మానస సతీష్,వీర్ల ప్రశాంత్, మేజిక్ శశి,అంజలి,శివ,మధునయ్య, సునీల్,సినిమా దర్శకుడు కందుల వెంకీ,తదితరులు నటులు తమ పాత్రలకు ప్రాణం పోశారు.

సమగ్ర వివరాలను పరిశీలించి

రీ సర్వేలో నమోదు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



వాస్తవం : చందుర్తి

భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ, పట్టా భూములకు సంబంధించిన సరిహద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులను ఆదేశించారు.చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ... రీ సర్వేలో సేకరించే వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన భూమి విస్తీర్ణం, హద్దులు పరిశీలించిన అనంతరం నమోదు చేయాలని స్పష్టం చేశారు. సర్వే ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.భూముల రీ సర్వే ఉద్దేశ్యం, నిర్వహణ విధానంపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని, రైతులు ఆందోళనలకు గురికాకుండా రీ సర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ పరిశీలనలో ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, తహసీల్దార్ భూపతి, సర్వేయర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి

కేంద్ర ప్రాయోజిత పథకాల లక్ష్యాలు నెరవేరాలి

కేంద్ర శాఖలతో నిరంతర సమన్వయం చేసుకోవాలి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలని ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్, నవంబర్ 3:
తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలుపై మరింత దృష్టి సారించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. కేంద్ర పథకాల కింద కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంతో పాటు, ఆయా పథకాల ద్వారా ఆశించిన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో కేంద్ర ప్రభుత్వ సెక్రటర్, సెంట్రల్ స్పాన్సర్డ్ స్కీమ్స్ అమలు, నిధుల కేటాయింపులు, ఖర్చులు, పెండింగ్ బిల్లులు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై భట్టి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నుంచి నిధులు పొందేందుకు ఉన్న అన్ని అవకాశాలను శాఖలవారీగా గుర్తించి, అవసరమైన ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల మార్గదర్శకాలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని, కేంద్ర శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ నిధుల సాధనకు కృషి చేయాలని అధికారులకు దిశ నిర్దేశం చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి గరిష్ఠ స్థాయిలో నిధులు రాబట్టుకోవాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. వివిధ శాఖల పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల వినియోగం, పురోగతిని సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి... కేంద్రం కేటాయించిన నిధులను సమర్థవంతంగా ఖర్చు చేయడంతో పాటు, వాటి ద్వారా ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం కూడా 40 శాతం నిధులను సమకూరుస్తున్నందున, నిధుల ఖర్చుపైనే కాకుండా వాటి ద్వారా సాధిస్తున్న ఫలితాలు, ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాష్ట్రానికి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే పథకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో పనిచేస్తున్న లైజన్ అధికారులు సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. కేంద్రం నుంచి నిధుల విడుదల సాధించడంతో పాటు, పెండింగ్ అంశాల పరిష్కారానికి వారితో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి వివిధ కేంద్ర మంత్రులకు రాసిన లేఖల్లో ప్రస్తావించిన అంశాలపై కూడా సకాలంలో తదుపరి చర్యలు తీసుకుంటూ, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఆదేశించారు. మూల ధన పెట్టుబడుల కోసం రాష్ట్రాలకు కేంద్రం అందించే ప్రత్యేక సహాయ పథకం (స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) వంటి కేంద్ర కార్యక్రమాలను రాష్ట్రం గరిష్ఠంగా సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. పథకాల అమలుకు ఆటంకంగా ఉన్న పెండింగ్ సమస్యలు, సాంకేతికపరమైన ఇబ్బందులను త్వరిత గతిన పరిష్కరించి ముందుకు తీసుకెళ్లాల న్నారు. ముఖ్యంగా నీటిపారుదల, పట్టణాభివృద్ధి, రవాణా, వ్యవసాయం, వైద్య ఆరోగ్య శాఖలు కేంద్ర పథకా లను సమర్థవంతంగా అమలు చేయాలని సూచిం చారు. తద్వారా ఆయా పథకాల కొనసాగిం పునకు, అదనపు నిధుల సాధనకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.

మోదీని రావణుడితో పోల్చిన

దుర్మార్గపు సీఎం రేవంత్

ఫాంహౌస్‌లో మందు సోడా కలిపే సంస్కృతి మాది కాదు

కేంద్ర మంత్రి బడి సంజయ్






వాస్తవం : నిర్మల్ : దేశం కోసం, ధర్మం కోసం, పేదల కోసం పరితపించే మహారుషి ప్రధాని మోదీ అని, అలాంటి గొప్ప వ్యక్తిని రావణుడితో పోల్చిన దుర్మార్గపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. తమ పార్టీ ఢిల్లీకి మూటలు మోసే పార్టీ కాదని, ఫాంహౌస్‌లో గ్లాసులో మందు, సోడా కలిపే సంస్కృతీ తమది కాదని వ్యాఖ్యానించారు. తమది దేశాన్ని రక్షించే పార్టీ అని అన్నారు. మంగళవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మల్‌లో నిర్వహించిన మహా పాదయాత్ర సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. మనదేశ పౌరులే మన ప్రధానిని నిర్ణయించాలని, పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్ వంటి దేశాల వ్యక్తులు వచ్చి నిర్ణయిస్తామంటే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. సీఏఏ, ఎన్ఆర్‌సీలను కాంగ్రెస్ వ్యతిరేకించిందని చెబుతూ పరాయి దేశస్థులకు భారత్‌లో ఓటు హక్కు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ఇలాగే మొరిగితే త్వరలో ఎన్ఆర్‌సీ కూడా పట్టుకొస్తామని, పరాయి దేశస్థులను తరిమి కొడతామని హెచ్చరించారు. తనను, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నవారిపై సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారెక్కడున్నా వదిలిపెట్టమని, వారి బట్టలూడదీసి కొడతామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పునాదులు కదిలాయి : రఘునందన్

కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాదయాత్రతో తెలంగాణలో కాంగ్రెస్ పునాదులు కదిలాయని, అందువల్లే పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన హామీల మీద సోయి ఉంటే గత 12 ఏళ్లుగా మహేశ్ గౌడ్ ఏమీ చేశారో చెప్పాలని, వాటిపై జంతర్ మంతర్‌లో ధర్నా చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ప్రజలకు తాగేందుకు నీళ్లు కూడా లేని పరిస్థితిని రేవంత్ ప్రభుత్వం కల్పించిందని ఆయన ఆరోపించారు.

సర్‌లో పేరు గల్లంతైతే..

ఫారం-6 సమర్పించొచ్చు: ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ, నవంబర్ 3: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన వారు.. ఫారం-6ను సమర్పించడం ద్వారా తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టం చేసింది. సర్‌కు ముందు గత ఓటరు జాబితాలో పేరు ఉండి, కొత్త జాబితాలో పేరు లేని వారు.. తుది జాబితాలో చోటు పొందేందుకు వీలుగా, ఓటర్లలో ఉన్న గందరగోళానికి తెరదించుతూ ఈసీఐ వివరణ ఇచ్చింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులకు లేఖ రాసింది. "ప్రస్తుతం కొనసాగుతున్న సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల ముసాయిదా జాబితాలో పేరు గల్లంతైన వారు ఫారం-6ను సమర్పించేందుకు వెనుకాడుతున్నారని మా దృష్టికి వచ్చింది. ఎందుకంటే ఫారం-6తోపాటు, మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకుంటున్నామన్న ధ్రువీకరణ కూడా ఇవ్వాల్సి ఉండడమే ఈ గందరగోళానికి కారణం. పాత ఓటర్లు ఫారం-6ను సమర్పించినట్టయితే వారిపై ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద చర్యలు తీసుకోవడం ఉండదు. కేవలం చట్టవిరుద్ధంగా, తప్పుడు ధ్రువీకరణలు ఇచ్చిన వారే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది"అని ఈసీఐ స్పష్టం చేసింది.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు

వాస్తవం : వలిగొండ :

మండలకేంద్రశీలోని ప్రధాన రహదారి భారత్ పెట్రోల్ పంపు ఎదురుగా రెండు బైకులు ఢీకొని ఈద్దరికీ గాయాలు అయిన ఘటన మంగళవారంచోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్లకు చెందిన వెంకటేశ్వర రావు, గోపిలు ఇద్దరూ టైల్స్ పని చేయడానికి రామాయంపేటకు వెళుతుండగా ప్రమాద వశతు ఎదురుగ వచ్చిన బైకు ఢీ కొట్టడంతో వారికి గాయాలు అయ్యాయి. అటు గా వెళుతున్న ప్రయానికులు 108కు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స నిమిత్తం 108 వాహనంలో వారిని రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తర్శలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

రైతు నేస్తం కార్యక్రమంతో రైతులకు సాగుపై అవగాహన

ఎల్‌నినో ప్రభావం, యాసంగి పంటల సాగుపై శాస్త్రవేత్తల సూచనలు



వాస్తవం : జగదేవపూర్

తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక రైతు నేస్తం కార్యక్రమం 113వ ఎపిసోడ్ ప్రత్యక్ష ప్రసారాన్ని మంగళవారం జగదేవ్‌పూర్, మునిగడప రైతు వేదికల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ఎల్‌నినో ప్రభావం, వర్షపాత పరిస్థితులు, భూగర్భ జలమట్టాలు, యాసంగిలో చిరుధాన్యాలు, పశుగ్రాస పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. పురుగుమందుల సురక్షిత వినియోగం, పీపీఈ కిట్ల ప్రాముఖ్యత, మామిడి తోటల యాజమాన్య పద్ధతులపై సూచనలు అందించారు. రైతుల సందేహాలకు అధికారులు, శాస్త్రవేత్తలు సమాధానాలిచ్చారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, కృషి సఖీలు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208.
Cell No - 8074124190 ... Editor : MANASANI KRISHNA REDDY